# జన జాగృతి

ఎడిటర్ : రామ్ కుమార్ దుగ్యాల

News Daily
Digital Paper

హైదరాబాద్ | సోమవారం 23 సెప్టెంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 102



తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రారంభమైన శాంతి హోమం

3లో

## రాజయ్య కమిటీ హౌస్ అరెస్ట్

### గాంధీ దవాఖానకు వెళ్లకుండా నిర్బంధం



**హైదరాబాద్:**

గాంధీ సహా రాష్ట్రంలోని దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు నియమించిన బీఆర్ఎస్ (BRS) నిజ నిర్ధారణ కమిటీకి కాంగ్రెస్ సర్కార్ అడ్డంకులు సృష్టిస్తున్నది. ప్రభుత్వ హాస్పిటళ్లలో పరిస్థితులను అధ్యయనం చేయకుండా నిర్బంధాలకు పాల్పడుతున్నది. రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య వ్యవస్థపై స్టడీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో త్రిసభ్య కమిటీని బీఆర్ఎస్ పార్టీ నియమించిన విషయం తెలిసిందే. ఈ కమిటీ నేటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనుంది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు గాంధీ దవాఖానను సందర్శించనుంది. ఈ నేపథ్యంలో రాజయ్య సహా కమిటీ సభ్యులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వారి ఇండ్ల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ముగ్గురు నాయకులను అరెస్టు చేసేందుకు యత్నిస్తున్నారు.

# రోజుకో డ్రామా..

## ఫార్మాసిటీపై రేవంత్ సర్కారు డొంకతిరుగుడు!



- రోజుకో డ్రారద్దు చేశామంటూ ఒకసారి.. చేయలేదంటూ మరోసారి..!
- మీడియా ముందు చెప్పేదొకటి.. న్యాయస్థానంలో మరొకటి!
- ఫార్మా విలేజ్, క్లస్టర్ అంటూ పూటకో మాట చెప్తున్న సర్కార్
- జిల్లాల్లోనూ ఫార్మా క్లస్టర్లంటూ ప్రభుత్వాధినేత ప్రకటనలు
- అనేకచోట్ల మొదలైన భూసేకరణ ప్రాజెక్టు రద్దయితే భూములు
- తిరిగివ్వాలన్నది నిబంధన తేల్చాలని పట్టుబడుతున్న రైతులు
- ఫార్మా బదులు స్పోర్ట్స్ విలేజ్‌ని తెరపైకి తెచ్చిన సర్కార్!
- ప్రాజెక్టు రద్దయితే భూములు తిరిగివ్వాలన్నది నిబంధన

ఫార్మాసిటీపై రాష్ట్రప్రభుత్వం డొంకతిరుగుడు వైఖరిని అవలంబిస్తున్నది. ఉంటుందం టూ ఒకసారి, చేపట్టలేమని మరోసారి ప్రకటి స్తూ గందరగోళం సృష్టిస్తున్నది. ప్రాజెక్టును చేపట్టలేక.. వద్దని చెప్తే సేకరించిన రైతుల భూములు వెనక్కి ఇవ్వలేక రోజుకో మాట చెప్తున్నది, ప్రభుత్వాధినేత కూడా రెండునాల్కల ధోరణిని అవలంబిస్తున్నారు. ఆయనే ఒకటీ రెండు సార్లు ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు స్వయంగా ప్రకటించారు. ఒకసారి ఫార్మా సిటీ!.. మరోసారి ఫార్మా విలేజ్!.. ఇంకోసారి జిల్లాల్లో ఫార్మా క్లస్టర్స్! ఇట్లా సీఎం వైఖరి కూడా మారుతూ వచ్చింది. మీడియా ముందు, కాంగ్రెస్ సభల్లో చెప్తున్నదానికి పొంతన ఉండటం లేదు. సీఎం వ్యాఖ్యల తర్వాత జిల్లాల్లోనూ ఫార్మా క్లస్టర్లకు ప్రక్రియ మొదలైంది.



3లో

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంపై కాంగ్రెస్ మూకల దాడి

మెదక్: నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి (MLA Sunitha Lakshma Reddy) నివాసంపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఇటుకలు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఆదివారం అర్ధరాత్రి హంగామా చేశారు. వినాయక నిమజ్జనం అడ్డుపెట్టుకుని గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఇంటి గేటు ముందు పటాకులు కాల్చారు. అయితే ఆ ఇంట్లో ఉంటున్న మనిదీప్ గౌడ్ అనే యువకుడు ఇదేంటని అడిగితే.. అతనిపై దాడిచేశారు. అంతటితో ఆగకుండా ఇంటిపైకి ఇటుకలు విసిరారు.



### భాషా సమైక్యతే భావ సమైక్యత!



3లో

### ఉస్మానియా దవాఖానలో పాము కలకలం



3లో

### ముంపునకు చెక్.. ఎస్ఎన్‌డీపీ ద్వారా నిజం చేసిన బీఆర్ఎస్ సర్కార్



2లో

### భారత్ స్వర్ణ చరిత్ర.. చెస్ ఒలింపియాడ్‌లో డబుల్ ధమాకా




2లో

### ఈ ఎన్నికల్లో ఓడిపోతే మళ్లీ పోటీ చేయను.. ట్రంప్ కీలక ప్రకటన

అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు మరో 43 రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ప్రధాన అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump), కమలా హారిస్ (Kamala Harris) తమ ప్రచార జోరు పెంచారు. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో తాను గెలవకపోతే మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించారు.



## తిరుపతి లడ్డూపై రాజకీయం చేయడం తగదు



దుబ్బాక: ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ విషయమై రాజకీయం చేయ డం బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. టీటీడీ లడ్డూ అపవిత్రత చోటు చేసుకుందని కొద్ది రోజులుగా ఏపీ సీఎం చంద్రబాబు , మాజీ సీఎం జగన్‌తో సహా ఆయా పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ టీటీటీ, లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు.

3లో

### శ్రీలంక నూతన అధ్యక్షుడిగా దిసనాయకే ప్రమాణస్వీకారం



2లో

# నిర్ణయం తీసుకున్నాం.

### ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై తగ్గేది లేదు: సీఎం రేవంత్‌రెడ్డి



## దేవుడా.. ఈ సర్కారు మా సావుకొచ్చింది

2లో

సామాన్యుడి గుండెల్లో హైడ్రా గునపం..
హైడ్రా కూల్చివేతల మధ్య సామాన్యుడి ఆక్రందన
అమీన్‌పూర్, కూకట్‌పల్లిలో మూడు చోట్ల చర్యలు..
నల్లచెరువు కింద 16 ఆక్రమణలు తొలగింపు



## దాతలు దయతలిస్తే సీఎం బ్రేక్ ఫాస్ట్

### బీఆర్ఎస్ పథకానికి నయా పైసా విడుదల చేయని సర్కారు

2లో



### గూగుల్ టు ఎన్విడియా.. 15 టాప్ టెక్ సీఈవోలతో ప్రధాని మోదీ రౌండ్ టేబుల్ సమావేశం

3లో